# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 03 మే, 2026 | పేజీలు :06


## ప్రజా సంక్షేమమే పరిపాలనలో ప్రధాన ధ్యేయం



వివరాలు మెయిన్‌లో...

## ఏనుమాముల మార్కెట్‌లో సిసి కెమెరాల ప్రారంభం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లోసిసికెమెరాలను అటవీ పర్యావరణ దేవాదాయ, పర్యావరణ శాఖల మంత్రి కొండ సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మిర్చి తొడిమెలు కాలబెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, తొడిమెలు కాలబెట్టడం వల్ల వాతావరణం కాలుష్యమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అవసరమైతే ప్రత్యేకంగా వెహికల్ ఏర్పాటు చేసి వాటిని డంపింగ్ యార్డులకు తరలించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో సిసికెమెరాలు ఏర్పాటు చేసుకొని నేడు మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే అన్నారు. ఏనుమాముల పోలీస్ స్టేషన్ కు భవనాన్ని మంజూరు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. రైతు సంక్షేమానికి సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఐనవోలు, ఎదర మండలాల్లో అధిక మొత్తంలో పంట క్రాప్ వచ్చిందని, నిత్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ రైతులకు భరోసాను ఇస్తూ ప్రభుత్వం మద్దతు ధరతో దాన్యం, మొక్కలను కొనుగోలు చేస్తుందని చెప్పన్నామని, అకాల వర్షాల వల్ల ఇబ్బందులు పడే అవకాశం ఉందని రైతాను ఉత్తమ దృష్టికి తీసుకువచ్చానని, వెంటనే సమీపంలోని ఫంక్షన్ హాల్స్, గోడౌన్ లలో ప్రతినిధులతో మాట్లాడి కొనుగోడు చేసిన పంటను వెనువెంటనే తరలించిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కూలీల కొరత ఉందని, ఎక్కువ మొత్తంలో లారీ లోడ్ చేసేవారు బీహార్, ఇతర రాష్ట్రాల నుంచే ఉంటారని, కూలీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ లోని జేఎన్ఎస్ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో మొత్తం 21 రకాల క్రీడల్లో శిక్షణ అందించబడుతుందని తెలిపారు.ఈ వేసవి శిక్షణ శిబిరానికి 350 మంది విద్యార్థులు ఎంపిక కావడం సంతోషకరమని, ఇది యువతలో క్రీడలపై ఆసక్తిని పెంచుతుందని అన్నారు. పిల్లలు క్రీడలలో రాణించేలా తాను తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.క్రీడలు కేవలం శారీరక దారుఢ్యానికే కాకుండా, భవిష్యత్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కూడా మార్గం చూపుతాయని ఆయన స్పష్టం చేశారు. యువత క్రీడలను అలవాటు చేసుకుని శ్రమతో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ అధికారి ప్రశాంత్,నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కోచ్ లు ,క్రీడాకారులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

### అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి









**ప్రజాపక్షం/ములుగు:**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలతో మమేకమై సంపూర్ణ సమగ్ర అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తునన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్ళాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన...ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆర్‌డిఓ వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావులతో కలిసి హాజరై రాష్ట్ర గేయాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి వివరాలను పిపిటి ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, త్వరలో అమలు జరగబోయే మరిన్ని సంక్షేమ పథకాలకు గురించి ప్రజలకు పూర్తి స్థాయిలో సమగ్రంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజాపాలన దరఖాస్తులను క్షేత్రస్తాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జనగణనలో భాగంగా ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు జరుగుతున్న సెల్ఫ్ ఎన్యునరేషన్‌ల ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు రూపొందించిన యాక్షన్ ప్లాన్‌తో ముందుకు సాగాలని ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకురావాలని కోరారు. మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ మాట్లాడుతూ మున్సిపాలిటీ నూతన పాలక వర్గం ఏర్పడిన అనంతరం ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తీసుకురావడం సంతోషకరంగా ఉందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో రెండు కొత్త బోర్‌వెల్స్‌ను వేయడం జరిగిందని, ఆరు పాత బోర్‌వెల్స్‌ను పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేశామని, వేసవికాలం దృష్ట్యా ఐదు చలివేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 20 వార్డులలోని సమస్యలను స్థానిక కౌన్సిలర్లతో పర్యవేక్షించి పరిశీలించడం జరుగుతుందని వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి రవీందర్, మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్లలోనూ ప్రజావాణి

**ప్రజాపక్షం/జనగామ:**జిల్లాలో ప్రజల వినతులు త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం జారీ చేసిన తాజా మార్గదర్శకాల మేరకు ఇక నుండి ప్రతి సోమవారం రెవెన్యూ డివిజన్‌లో ఆయా ఆర్‌డిఓలు ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తారని జనగామ జిల్లా కలెక్టరేట్ సూపరిండెంట్ రజిత తెలిపారు. శనివారం ఆమె ఒక ప్రకలన చేస్తూ సోమవారం నిర్వయించే కార్యక్రమానికి నోడల్ అధికారిగా ఆర్‌డిఓలు వ్యవహరిస్తారని, అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై వినతులు స్వీకరిస్తారన్నారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి వినతిని ఆన్లైన్ నమోదు చేయాలని, ప్రతి వినతి దారునికి యూనిక్ రిఫరెన్స్ నెంబర్‌తో పాటు రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పోర్టల్ ద్వారా వినతుల నమోదు, శాఖల వారిగా కేటాయింపు, చర్యల నివేదికలు, మధ్య నివేదికలు, ఫిర్యాదుల స్థితి పర్యవేక్షణ సులభతరం అవుతుందన్నారు. అన్ని శాఖల అధికారులు తమ వినతుల్ని 30 రోజుల్లోపు పరిష్కరించి సంబంధిత నివేదికను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రజలు తమ వినతులు నమోదు చేసుకోవడానికి వాటి స్థితిని తెలుసుకోవడానికి సిజిజి ప్రజావాణి పోర్టల్‌ను వినియోగించుకోవాలన్నారు.

## బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన యాట సరిత ఇటీవల మృతిచెందడంతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ దాతల సహకారంతో నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వారు చెప్పారు. చిన్న వయసులో తల్లిని కోల్పోవడం బాధాకరమని, పిల్లలకు ట్రస్ట్ నుండి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, కార్యదర్శి హరీష్, కోశాదికారి ఒర్రె కుమారస్వామి, మృతుని కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హేమాచలుని దర్శించుకున్న జిల్లా జడ్జి

**ప్రజాపక్షం/మంగపేట:**ములుగు జిల్లా మంగపేట మండలంలో అతి పురాతన ఆలయం మల్లూరులో హేమచల కొండల్లో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల ఆలయానికి బ్రహ్మోత్సవాలా సందర్బంగా శనివారం ములుగు జిల్లా జడ్జి ఎస్విపి చంద్రకళ దర్శించుకున్నారు. ముందుగా వారిని ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రం గారి సురేష్ స్వాగతం పలికారు. తరువాత వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత చింతామణి మహిమలు ఆలయ చరిత్ర వివరించి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు శేష వస్త్రాలు జిల్లా జడ్జి చంద్రకళ కి అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ టివిఆర్ సూరి ఉత్సవ కమిటీ చైర్మన్ సభ్యులు దేవస్థానం అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# 69 మందితో కాంగ్రెస్ జిల్లా కమిటీ

**ప్రజాపక్షం/జనగామ:**జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటిని శనివారం రాష్ట్ర అధ్యక్షులు మహేష్‌కూమార్‌గౌడ్ ప్రకటించారు. జిల్లా అధ్యక్షురాలుగా లకావత్ ధన్వంతిని గతంలోనే నియమించగా ఏడురుగు ఉపాధ్యాక్షులను నియమించారు. వారిలో కొత్త కరుణాకర్‌రెడ్డి, ఉప్పల సురేష్‌బాబు, లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, గుడి వంశీదర్‌రెడ్డి, కీసర దిలీఫ్‌రెడ్డి, ఉడుత రవి యాదవ్, నూకల బాల్‌రెడ్డిని నియమించగా ప్రధాన కార్యదర్శులుగా మేడ శ్రీనివాస్, వేమళ్ల పద్మ, ఎండి మదార్, తోటకూరి పాండుక్రిష్ణ, బొమ్మిశెట్టి సరిత, బేతి జయపాల్‌రెడ్డి, ఇళ్లందులు బేబి, భీమారాజ్, తీగల మహేందర్, బానోతు బాస్కర్, ఎండి అన్వర్, జిల్లెల సిద్దా రెడ్డి, గంగం నర్సింహ్మరెడ్డి ఉన్నారు. ట్రెసరర్‌గా సరాబు మధు, స్పొక్స్‌మెన్‌గా బెలిదే వెంకన్న, నరేంద్ర పవార్, జక్కుల వేణుమాధవ్, సెక్రటరీలుగా జమాల్ షరీఫ్, బలబోజు శ్రీనివాస్, దామోర లూక, ధర్మారపు బిక్షపతి, బక్క పుల్లయ్య, పెనుగొండ రమేష్, గడ్డమీద సురేష్, నామల బుచ్చయ్య, బూక్య స్వామినాయక్, కొల్లూరి నర్సింహులు, సింగపురం దయాకర్, శాగంటి మనీదర్, తాటికొండ సంపత్‌కుమార్, వంగాల మల్లారెడ్డి, జొన్నగోని కిష్టయ్య, గోనే దామోడర్‌రెడ్డి, బృంగి శివయ్య, దాటారపు రమేష్, గోరేంతల వీరన్న, కమిటి సభ్యులుగా ఇరిగే మహేందర్, గుగులోతు క్రిష్ణ, కేమిడి అమృతరెడ్డి, , రాజబోయిన లక్ష్మి నారాయణ,బొట్ల శ్రీనివాస్, బూమ రంగయ్య, అవుల సురంజన్‌రెడ్డి, కీసర సునిల్‌రెడ్డి, వెణు వదన,లింగాల రాజేందర్‌రెడ్డి, దోర్నాల వెంకటేశ్వర్లు, ఎండి సర్వర్, ముచ్చ రాజారెడ్డినలను నియమిస్తూ టిపిసిసి అధ్యక్షులు జాబితా విడుదల చేశారు. వీరంతా గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతం వంటివి చేయాల్సి ఉంది.

## బొగ్గు ఉత్పత్తిని పెంచాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**భూపాలపల్లి ఏరియాలో సంస్థ నిర్దేశించిన లక్ష్యం ప్రకారం బొగ్గు ఉత్పత్తిని పెంచవలసిన అవసరం ఉందని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ నెల కు సంబంధించిన వివరాలు, రవాణ వివరములను వెల్లడించారు. ఈ మే నెల ఏరియా లక్ష్యం 2.38 లక్షల టన్నులు కాగా ఏఓపి ఆన్యువల్) ఆపరేషన్ ప్లాన్) ప్రకారం రవాణా 2.38 లక్షల టన్నులు ఉండగా ఓపెన్ కాస్ట్ కేటీకే ఓసి 2 కేటీక ఓసి 3 ఓబీ రిమూవల్ 32.50 గావుందని వివరించారు. అధికారులు ,ఉద్యోగులు ఉత్పత్తి పెంపు లక్ష్యాలను సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచడానికి సమన్వయంతో కూడిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.అన్ని విభాగాల ఉద్యోగులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉత్పత్తి పెంపు దిశగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఎస్‌డిఎల్ యంత్రాల పనిగంటలను పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకు తగిన విధంగా ప్లానింగ్ అమలు జరగాలని తెలిపారు. భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, రక్షణ విషయంలో రాజీ లేదు అని ఆయన స్పష్టం చేశారు. రక్షణతో కూడిన ఉత్పత్తి ద్వారానే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## సేంద్రీయ పద్ధతి ద్వారా పంటలు పండించాలి



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండలంలోని రంగాపూర్ బాలాజీనగర్ సంద్రగూడెం కర్లపల్లి లక్ష్మి పురం గ్రామాలలో అజీం ప్రేంజీ ఫౌండేషన్ ఏపీఎఫ్ వనసమాఖ్య ఆధ్వర్యంలో 300మంది రైతులచే ప్రకృతి వ్యవసాయం ను అభివృద్ధి చేయించడం జరుగుతుంది ఆ రైతులకు సుమారు 100 మందికి 1000 రూపాయల విలువైన విత్తనాల కిట్లు ములుగు జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రంగాపూర్ గ్రామంలో కూరగాయ విత్తనాల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ మోడెం సమ్మక్క ప్రారంభించగా ములుగు ఉద్యానవన శాఖ విస్తరణ అధికారి జీవన్ రెడ్డి చేతుల మీదుగా కూరగాయ విత్తనాల కిట్లను పంపిణి చేశారు హెచ్ ఈ ఓ జీవన్ రెడ్డి మాట్లాడుతూ పంట మార్పిడి అంతర పంటలు ద్వారా రైతులు అదనపు పొందవచ్చునని తెలిపారు తెలంగాణ ప్రభుత్వం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా హైబ్రీడ్ కూరగాయ విత్తనాల కిట్లు అందిస్తున్నామని చెప్పారు వనసమాఖ్య సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ ప్రకృతి సేద్యంలో బాగాంగ ఈ కూరగాయల పంటలను వేసుకోవాలి వీటిని రసాయన ఎరువులు మందులు వాడకుండా సేంద్రియ పద్ధతుల ద్వారా పండించుకోవాలి ఇలా చేయడం వలన పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి పంట నాణ్యత పెరుగుతుందని రైతులు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు కూరగాయ విత్తనాలు రైతులకు అందించినందుకు న్యాచురల్ ఫార్మింగ్ రైతు మాజీ సర్పంచ్ వాసం కన్నయ్య ఉద్యానవన శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ జీవన్ రెడ్డి వనసమాఖ్య సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గాందర్ల రమేష్ ఫీల్డ్ ఆర్గనైజర్ చేల రమేష్ రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ములుగు:**విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు వ్యవసాయ రైతులు, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన...ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 1వ తేదీ నుండి మే 7వ తేదీ వరకు విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, టిజిఎన్‌పిడిసిఎల్ ఎస్ఈ బిక్షపతిలతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ వ్యవసాయ రైతులు, ప్రజలు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదాల భారీ నుండి రక్షణ పొందేందుకు తగు జాగ్రత్తలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. వ్యవసాయ రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, పంపుసెట్లను, విద్యుత్ మోటార్లను, ఇనుప పైపులను, పుట్‌వాలను ఏమరపాటుగా తాకకూడదని, వాటిలో విద్యుత్ ప్రసారం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని స్వీయ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వర్షాలు కురిసే సమయంలో విద్యుత్ స్తంభాలను, తెగిపడిన తీగలు చెట్ల కొమ్మలకు తాకి అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఇంటి ఆవరణలో జిఓ వైర్‌ను ఉపయోగించి తడి బట్టలను ఆరవేయడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. ఎస్ఈ బిక్షపతి మాట్లాడుతూ విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చడం, కాలిన గీతలను సరిచేయడం అత్యంత ప్రమాదకరమని, వీధి దీపాలను సరి చేసేందుకు ఇతరులు విద్యుత్ స్తంభాలను ఎట్టి పరిస్థితిలో ఎక్కరాదని విద్యుత్‌శాఖ సిబ్బందికి వెంటనే తెలియజేయాలని అన్నారు. ఎవరికైనా విద్యుత్ షాక్ సంభవిస్తే దగ్గర్లోని వ్యక్తులు వారిని రక్షించాలని ఆత్రుతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ఎట్టి పరిస్థితుల్లో ముట్టుకోకూడదని, విద్యుత్ ప్రవహించని వస్తువులతో కరెంట్ షాక్‌కు గ్రీన్ వ్యక్తిని వేరు చేయడం సరైన మార్గమని తెలిపారు. ఆర్‌డిఓ వెంకటేష్, డిఈపి నాగేశ్వరరావు, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్‌పర్సన్ ఆసియా షహీన్, డిఎస్‌పి రవీందర్, డిపిఆర్ఓ రఫిక్, డిడబ్ల్యూఓ ప్రేమలత, ఏటూరునాగారం డిఈ ఎన్ పురుషోత్తం, ములుగు ఏడిఈఎన్ వేణుగోపాల్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దత్తత సహాయ కేంద్రం హెల్ప్ డెస్క్ ప్రారంభం




**ప్రజాపక్షం/భూపాలపల్లి** :జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో దత్తత సహాయ కేంద్రం హెల్ప్ డెస్క్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించినట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జి.మల్లేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లా మరియు పరిసర ప్రాంతాలలో దత్తత కోరే వారికి సరైన మార్గదర్శకత్వం అందించేందుకు ఈ హెల్ప్ డెస్క్ ఉపయోగపడుతుందని తెలిపారు. పిల్లల హక్కులను పరిరక్షిస్తూ, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అధికారికంగా దత్తత ప్రక్రియ ఎలా ఉండాలో తెలియజేయడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. మాతృత్వం ఒక వరమని, ఆ వరానికి నోచుకోని వారు లేదా దత్తత ద్వారా పిల్లలను పొందాలనుకునే వారు తప్పనిసరిగా అధికారిక విధానాల ద్వారా దత్తత తీసుకోవాలని, ఇందుకోసం ఈ సహాయ కేంద్రాన్ని సంప్రదించవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, డీసీపీయూ సోషల్ వర్కర్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి, ప్రవీణ్, కళావతి, సాయిరాం, శోభ, శైలజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు




**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం సమీపంలో గల సిరొంచా జాతీయ రహదారిపై ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కాళేశ్వరం గ్రామానికి చెందిన ములుకల్ల ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని శుక్రవారం రాత్రి తెలంగాణ ఐటీ,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించి వారికి ప్రగాడ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలు సమర్పించి నివాళలర్పించిన మంత్రి శ్రీధర్ బాబు రోడ్డు ప్రమాదం సంఘటన జరిగిన తీరుపై కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆయన వెంట మెట్ పల్లి గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ శోభా రవీందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ ఎంపిపి బందెల సత్యమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు మనోజ్ రెడ్డి, మాచర్ల అరుణ్, షకీల్, నగేష్, కుమార్, శ్రీనివాస్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## దర్దేపల్లిలో వెంకన్న స్థూపం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని దర్దే పల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి వెంకన్న ఇ టీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో వెంకన్న స్థూపం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చిట్యాల సోమన్న, చందు నా యక్, మండల కార్యదర్శి మాచర్ల సా రయ్య, ఇంద్రా రెడ్డి, గ్రామ సర్పంచ్ రేణుక, సురేష్, మాజీ సర్పంచ్లు సోమయ్య, కు మార్, జాహ్నవి, దండయ్య, ఉప సర్పంచ్ సోమయ్య, సీపీఎం నాయకులు సోమతస్య ం, నాగయ్య, అశోక్ బాబు, మదార్, సంప త్, నర్సయ్య, వేణు, మధు, కుమారస్వామి, పద్మ, రమ్య, వెంకన్న, యాకలక్ష్మి , విక్కీ రాజు, సమ్మయ్య, రమేష్, నర్సయ్య, కొమురయ్య, సాంబాజికుమార్, పాల్గొన్నారు.

## ఇకపై రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో ప్రజావాణి

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లాలో ప్రజల వినతులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం జారీ చేసిన తాజా మార్గదర్శకాల మేరకు, ఇకపై ప్రతి సోమవారం రెవెన్యూ డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం ఆయా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయాలలో నిర్వహించడం జరుగుతుందని కలెక్టరేట్ సూపరిండెంట్ రజిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ వినతులను నమోదు చేసుకోవడానికి, వాటి స్థితిని తెలుసుకోవడానికి సీజీజీ ప్రజావాణి పోర్టల్‌ను వినియోగించుకోవాలని కోరారు.

## హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

ప్రజాపక్షం/కొడిపల్లి:మండల పరిధిలో శనివారం హనుమాన్ ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. వెల్మకన్న గ్రామంలోని బాలవీర హనుమాన్ ఆలయంలో పూజారి మెట్టు రాములు శర్మ ఆధ్వర్యంలో ఉదయం పంచామృత అభిషేకం, చందన అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు, లండన్‌కి చెందిన ఎన్నారై భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సేవా భావాన్ని చాటుకున్నారు. అలాగే కంచనపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కొట్టాల గ్రామంలోని వీర హనుమాన్ ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామానికి చెందిన ఆంజనేయ స్వామి మాలదారులు అరుణ్ స్వామి బృందం సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ భగవత్ కార్యాలలో పాల్గొనడం ద్వారా మనసుకు ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగా ద్వారా మనసుకు ప్రశాంతత

### మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్

ప్రజాపక్షం/నర్సాపూర్:యోగా ద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మనసుకు ప్రశాంతత లభిస్తుందని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మచ్చనూరి లక్ష్మి రాజు యాదవ్ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలో బుద్ధ పౌర్ణమి సందర్భంగా లక్ష్మి పిరమిడ్ యోగ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ యోగా ద్వారా మంచి ప్రశాంతత లభించడమే కాకుండా నేటి వేగవంతమైన జీవితంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగ ఉపయోగ పడుతుందని, అందుకే ప్రతిరోజు యోగ ధ్యానం చేయడం ద్వారా సానుకూల ఆలోచనలు పెరగడమే కాకుండా బుద్ధుడు సూచించిన శాంతి ఆత్మస్థైర్యం అంటే విలువలు యోగ ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు యోగాను అలవాటు చేసుకొని ఆయోగాను ఆచరించడం ద్వారా శరీరకంగా మానసికంగా బలంగా ఎదగ గలరని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి పిరమిడ్ యోగా కేంద్రం నిర్వాహకులు, స్థానిక ప్రజలు, యోగ సాధకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మక్కల కొనుగోళ్లను అధికారులు వెంటనే వేగవంతం చేయాలి

ప్రజాపక్షం/రఘునాథపల్లి: ఇటీవల కంచనపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించి చేపట్టిన మక్కల కొనుగోలు కేంద్రంలో గత కొద్ది రోజులుగా మక్కల కొనుగోలు నిలిచి, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు రైతుల ఆవేదనను అర్థం చేసుకుని కొనుగోళ్లు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని యాదగిరి సందర్శించి రైతులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంచనపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రారంభించిన మక్కల కొనుగోలు కేంద్రం నేడు రైతుల పాలిట శాపంగా మారింది. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన మక్కలను నిర్వాహకుల నిర్వహణ లోపం చేత, రైతులు ఉదయం నుండి సాయంత్రం వరకు కాంటా ఎప్పుడు ప్రారంభిస్తారోనని తెలియక మండుటెండలో ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తూ పడి గాపులు కాస్తున్నారు. గన్నీ బ్యాగులు లేకపోవడంతో కొంతమంది రైతులు చేసేదేమీ లేక 30 రూపాయలకు ఒక గన్నీ బ్యాగ్ చొప్పున కొని తెచ్చుకుని కాంటా కొరకు మక్కలు నింపుకోవాల్సిన దుస్థితి.



ఇదిలా ఉంటే రైతులు మక్కలు తేవొద్దంటూ కొనుగోలు కేంద్రం వద్ద నిర్వాహకులు బోర్డు పెట్టడంతో చేసేదేమీ లేక ట్రాక్టర్లతో మక్కలు తెచ్చిన రైతులు వెనుదిరిగి పోతున్నారు. కావున సంబంధిత శాఖల అధికారులు రైతుల ఇబ్బందులను గమనించి మక్కలు కొనుగోలు వేగవంతం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేదంటే రైతులందరిని ఏకం చేసి వారికి న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఇట్టి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వారిలో సీపీఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేష్, కంచనపల్లి గ్రామ కార్యదర్శి పసుల దానియేలు, సోమయ్య, మల్లారెడ్డి, మైసయ్య, రాజు, అనిల్, రైతులు పాల్గొన్నారు.

## హీట్ స్ట్రోక్‌తో గుండెకు ప్రమాదం

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఎండ తీవ్రతతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,ఎండ తీవ్రతతో గుండెకు ప్రమాదమని ప్రముఖ కార్డియాలజీ డాక్టర్ ఆనంద్‌రాజ్ తెలిపారు. హీట్ స్ట్రోక్‌తో గుండెకు ప్రమాదమని ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలుఅనే అంశంపై శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అవిప్తె ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్నందున గుండె జబ్బులు,బిపి,షుగర్ వంటి వ్యాధులు ఉన్న వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శరీరం పూర్తిగా డిహైడ్రేషన్‌కు గురి అయితే హీట్ స్ట్రోక్‌కు గురియై తద్వారా కిడ్నీ,గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న సమయంలో బయటకి సాయంత్రం సమయాలలోనే పనులు చూసుకోవాలని సూచించారు. హీట్‌స్ట్రోక్‌కు గురి అయిన వ్యక్తిని చల్లని ప్రదేశానికి తరలించి,శరీర ఉష్ణోగ్రతలు తగ్గే వరకు తడి గుడ్డతో తుడవాలని,తగిన లిక్విడ్స్ అందించాలన్నారు. ఒకవేళ అపస్మారక స్థితిలోకి సంప్రదించాలని అన్నారు. హైదరాబాద్ తరహాలో అన్ని రకాల చికిత్సలు అందిస్తున్నామని,24గంటలు అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## ఎస్సారార్ కళాశాలకు రెండు నూతన ఏఇడిపి కోర్సుల మంజూరు

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:కరీంనగర్‌లోని శ్రీరాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో 202627 విద్యాసంవత్సరానికి విద్యార్థుల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు రెండు నూతన అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ (ఏఇడిపి) కోర్సులు మంజూరు చేయబడ్డాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ తెలిపారు. కొత్తగా బికాం బిఎఫ్ఎస్ఐ( బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ ) బిఎస్సీ హెల్త్ కేర్ ఏఇడిపి కోర్సులు ప్రారంభం కానున్నాయి. అదేవిధంగా బిఎస్సీ లైఫ్ సైన్స్‌లో మెడికల్ ఫిజియాలజీ అనే కొత్త సబ్జెక్టును ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ ఏఇడిపి కోర్సుల ద్వారా విద్యార్థులు సాధారణ డిగ్రీ విద్యతో పాటు సంబంధిత రంగాల్లో ప్రాయోగిక శిక్షణ పొందే అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. బికాం (బిఎఫ్ఎస్ఐ) కోర్సు ద్వారా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో అవసరమైన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. బిఎస్సీ హెల్త్ కేర్ కోర్సు ద్వారా ఆరోగ్య



రంగానికి సంబంధించిన ప్రాథమిక ప్రాయోగిక పరిజ్ఞానం విద్యార్థులకు అందించబడుతుందని, ఈ కోర్సులు పరిశ్రమ చదువు పూర్తయ్యే సరికి ఉపాధి అవకాశాలను పొందేందుకు దోహదపడతాయని తెలిపారు. దోస్త్ వెబ్ ఆప్షన్‌ల ద్వారా ఎస్సారార్ కళాశాలను ఎంపిక చేసుకుని ప్రవేశం పొందాలని ప్రిన్సిపాల్ సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ పి.నితిన్, టి.రాజయ్య, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా.ఎం. శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పిల్లలు బాగా కష్టపడి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి–డిసిపి

ప్రజాపక్షం/జఫర్‌గడ్: పిల్లలు బాగా కష్టపడి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చైల్డ్ సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్, సే నో టు డ్రగ్స్ వీక్ చివరి రోజు సందర్భంగా ప్రజాధరణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ చైల్డ్ కేర్ ఇన్సిటిట్యూషన్, జాఫర్‌గడ్‌లో మహిళలు, పిల్లల సంక్షేమశాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీపీ, జిల్లా సంక్షేమాధికారి కోదండ రాములు హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తామని, తెలియని వ్యక్తులు చాక్లెట్లు, తినుబండారాల రూపంలో మత్తు పదార్థాలు ఇవ్వవచ్చని, అలాంటి వాటిని ఎట్టి పరిస్థితు



లలోను తీసుకోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య, సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ రామారావు, కుమారస్వామి, అధికారులు రవి కాంత్, స్వప్న, మమత, ప్రజాధరణ ఆశ్రమ ఇంచార్జిలు పూజ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద మాడిపోతున్న రైతులు



ప్రజాపక్షం/దేవరుప్పుల : కొనుగోలు కేంద్రాల వద్ద ఎండల్లో రైతులు మాడిపోతుంటే ప్రభుత్వానికి సోయి లేదా అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎర్రబెల్లి పార్టీ శ్రేణులతో సమావేశమై ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సమస్యలపై స్పందిస్తూ వడ్లు, మొక్క జొన్నల కొనుగోలులో జరుగుతున్న అలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మే 6న వరంగల్‌లో జరిగే రైతు సభకు రైతులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ అధ్యక్షుడు మల్లేశం, సుందర్, సోమయ్య, యాకయ్య, రవి, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించట్లేదా

ప్రజాపక్షం/దేవరుప్పుల : అక్రమ మైనింగ్ జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కడవెండి గ్రామ శివారు లకావత్ తండా శ్రీ వాసకొండయ్య లక్ష్మి నరసింహ స్వామి గుట్టపై నిర్వహిస్తున్న అక్రమ మైనింగ్ తవ్వకాల వద్దకు సుందర్ రాంరెడ్డి బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు,ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ మైనింగ్ నిర్వహిస్తున్న నిర్వాహకుడు నాలుగు రోజుల్లో ఇక్కడి నుండి వెళ్లకుంటే రెండు వేల మంది గ్రామస్తులతో కలిసి బీ ఆర్ఎస్ నాయకులు అల్లకల్లోలం సృష్టిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏల సుందర్, యాకయ్య, మల్లారెడ్డి, వేణు యాదవ్, నరసింహులు, మండల బీఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వరంగల్ రైతు సభను విజయవంతం చేయాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సిందె రామోజీ

ప్రజాపక్షం/కొడకండ్ల: వరంగల్ రైతు సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సిందె రామోజీ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం, రైతుల హక్కుల సాధన లక్ష్యంగా ఈ నెల 6న నిర్వహించనున్న వరంగల్ రైతు సభను ఘనంగా విజయవంతం చేయాలన్నారు. పంట కొనుగోలు లోపాలు, బస్తాల కొరత, రవాణా ఇబ్బందులు వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతు కో ఆర్డినేటర్ దికొండ వెంకటేశ్వర్ రావు, సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, ఆసిఫ్, సతీష్, షన్ను, కుమార్, సోమని, సోమన్న, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## నాట్య కళలను కాపాడుదాం

### జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్

ప్రజాపక్షం/శివ్వంపేట : మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నాలిచే నాట్యకళను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్ అన్నారు. శనివారం మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన భజన మండలి బృందానికి బీజీఆర్ ట్రస్టు బండారి క్రాంతి చేతులమీదుగా తబలాలు, తాళాలు అందజేశారు. అంతరించిపోతున్న గ్రామీణ సంస్కృతి కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దపులి రవి, జాతీయ మానవ హక్కుల సంఘం మండల అధ్యక్షులు సంద్ర సుదర్శన్, బుర్ర పెద్దపోచాగౌడ్, కుమ్మరి నాగరాజు, పిల్లి చిన్నకిష్టయ్య, పిల్లి నర్సింలు, బోన్ లింగం, పిల్లి ఏసోములు, దాసరి బాలయ్య, బండారు గోపి, అల్లీపూర్ బాలేష్, రంగప్ప బాలరాజ్, దాసరి లింగం, భజన భక్తులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య..

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బొజ్యా తండా గ్రామపంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం పంచాయతీ కార్యదర్శి కృష్ణ బొజ్యతండా గ్రామ దంపింగ్‌యార్డును పరిశీలించేందుకు వెళ్లగా అక్కడ బాత్రూం వద్ద ఈగలు గుంపుగా తిరుగుతుండడం గమనించి అనుమానంతో బాత్రూం డోరును తెరిచాడు. లోపల కుళ్లిన మగశవం కనిపించింది. మృతుడు అస్సాం రాష్ట్రం నుంచి జీవనోపాది కోసం స్థానిక శివశక్తి పరిశ్రమలో సెక్యూరిటిగార్డుగా పనిచేయడానికి వచ్చాడని గుర్తించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన అల్లాదుర్గం మండలం గొల్ల కుంట గిరిజన తండాలో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన విస్లావత్ శోభి బాయ్ తాండాకు సమీపంలో ఉన్న విద్యుత్ తీగలకు తగిలి ప్రమాదవశాత్తు మృతి చెందింది. దీని విలువ సుమారు 70 వేల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితులు కోరారు.

## వడదెబ్బతో గిరిజన రైతు మృతి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**మండలం లోని కోమటికుంట గిరిజన తండా కు చెందిన బి.బాన్య నాయక్ (55) వడదెబ్బతో మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. తనకున్న మేకలను గిరిజన తండా పరిసరాల్లో మేపుతూ ఉండగా అకస్మాత్తుగా అపస్మారక స్థితిలో పడిపోవడంతో స్థానిక గిరిజనులు జోగిపేట ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బాన్య నాయక్ మృతి చెందినట్లు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఎండ వేడిమి తట్టుకోలేక పడిపోవడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నిరుపేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజన తాండ వాసులు కోరారు.

# బివిఆర్ఐటిలో రతన్ టాటా బ్లాక్ ప్రారంభం



**ప్రజాపక్షం/నర్సాపూర్:**కీర్తిశేషులు రతన్ టాటా రతన్ టాటా నైతిక విలువలు కష్టపడి పని చేసే స్వభావం కలిగిన మహనీయుడని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టెక్నాలజీ, సాఫ్ట్వేర్ అండ్ సర్వీసెస్ విభాగ అధ్యక్షులు వి.రాజన్న అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి.వి.ఆర్.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో కీర్తిశేషులు రతన్ టాటా బ్లాక్ నూతన భవనం ప్రారంభించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన వి.రాజన్న మాట్లాడారు. తను 2007 సంవత్సరంలో కీర్తిశేషులు డాక్టర్ రతన్ టాటా కలిసి పని చేశానని ఆయన అనుభవాలను పంచుకున్నారు. యువతలో ప్రతిభను పెంపొందించే బాధ్యత గల విద్యాసంస్థలు ఇటువంటి విలువలను విద్యార్థుల్లో నాటాలని సూచించారు. మెరుగైన మౌలిక వసతులు లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని గుర్తు చేశారు. గ్రంథాలయాలు అభ్యాస వసతులు విద్యార్థుల విద్యా పురోగతికి ఉద్యోగ అవకాశాలకు ఎంతో బలమని పేర్కొన్నారు. అనంతరం విష్ణు విద్యాసంస్థల చైర్మన్ విష్ణు రాజు మాట్లాడుతూ తమ విద్యాసంస్థలు మేనేజ్మెంట్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సమాజాభివృద్ధికి మాత్రమే కాకుండా వ్యాపారంగ పురోగతికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. టాటా సంస్థలు వ్యాపార రంగంలో బలమైన నైతిక విలువల వ్యవస్థను నిర్మించడంలో విశేష కృషి చేశాయని భవిష్యత్తు తరాలు ఈ విలువలను కొనసాగించేలా విద్యాసంస్థలు వాటిని అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అత్యాధునిక సదుపాయాలతో రతన్ టాటా బ్లాక్ నిర్మించామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ సంస్థ లక్ష్యం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, మేనేజ్మెంట్ విభాగాధి పతి నాగేశ్వరరావు, ఇండస్ట్రీ రిలేషన్స్ సతీష్ చంద్ర, రవి కిరణ్, రాజు, శివకృష్ణన్, మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట అంటేనే ఆథ్యాత్మికవనం

### మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట అంటనే అధ్యాత్మిక వనమని..ఆంజనేయ స్వామి మాలలకు అంకురార్పన పడిందని, హనుమాన్ స్వాములకు అన్నదానం (బిక్ష) ఆధ్యం వేసింది మన సిద్దిపేట అని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరుగుతున్న భవిష్యత్ హనుమాన్ సిద్ది మహాయాగం కార్యక్రమంలో హరీష్‌రావు పాల్గొనగా... హైనుమాన్ దీక్ష పీఠాదిపతి దుర్గప్రసాద్ స్వామి ఆశీర్వచనం అందచేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ దుర్గప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో సిద్దిపేటలో ఈ యాగం జరగటం సంతోషకరమన్నారు. భవిష్యత్ బ్రహ్మ హనుమాన్ సిద్దిపేట మహాయాగం, సిద్దిపేటలో జరగటం గొప్ప విషయమన్నారు.ఈయాగంలో సుందరకాండ యజ్ఞం, 1400 సార్లు 72 గంటలు అఖండ హనుమాన్ చాలిసా పారాయణం జరుగుతుందన్నారు. హనుమంతునికి ఇష్టమైన తేనే,ఇ తమలపాకులు. పాలతో అభిషేకం కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. హనుమాన్ భక్తుల రూపంలో హనుమంతున్ని విశ్వవ్యాప్తం చేయటానికి దుర్గప్రసాద్ స్వామిజి ప్రయత్నం గొప్పదన్నారు.ఆయన చేస్తున్న సేవలో సిద్దిపేటకు ప్రాధాన్యత ఇవ్వటం మనందరికి గర్వకారణమన్నారు.ప్రతిసంవత్సరం కృష్ణ నదిలో నిర్వహించే స్థాయిలో మన సిద్దిపేట కోమటిచెరువు హనుమంతుని తెప్పోత్సవం జరుపుకోవటం మనందరికి గర్వకారణమన్నారు.

**రంగధాంపల్లి పట్టణంలో విలీనం అయ్యాక సమగ్రాభివృద్ది**

రంగధాంపల్లి సిద్దిపేట మున్సిపాల్టీలో విలీనం అయ్యాక సమగ్ర అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. రంగదాంపల్లి పంచవటి హనుమాన్ దేవాలయం అన్నప్రసాద భవన్‌ను ఆయన ప్రారంభించారు. ఈంసదర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట అన్నదానాలకు పెట్టింది పేరన్నారు. రావిచెట్టు హనుమాన్ ఆలయంలో 41 రోజులు, పంచముఖ హనుమాన్ ఆలయంలో 21 రోజులు, రావిచెట్టు హనుమాన్, ప్రసన్నంజనేయ ఆలయం, రంగధాంపల్లిలో అన్నదాన భవంలు ప్రారంభం చేసుకున్నామన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీ ఎన్నిక..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**బాసు తండా గ్రామ నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుగులోతు సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శనివారం గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు.ఆయనతో పాటు ఉపాధ్యక్షుడిగా జాటోతు భగవాన్,కార్యదర్శిగా గుగులోతు సునీల్,కోశాధికారిగా జాటోతు రెడ్డిలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు కాంతిశ్రీనివాస్,సురేష్,గుగులోతు కిషన్, గు గులోతు మల్సూర్,జాటోతు మల్సూర్,జాటోతు వెంకన్న, బానో తు మంగీలాల్ ,గుగులోతు గణేష్ పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రజాపక్షం/తొర్రూరు :** రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని తొర్రూరు మండల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి దయాకర్‌రావు పాల్గొని మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ పార్టీ తీరును ఎండగట్టేందుకు ఈ నెల 6న వరంగల్‌లో నిర్వహించే భారీ రైతు సభకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రానున్న సందర్భంగా రైతు సభను విజయవంతం చేయాలని అన్నారు. గతంలో ఎక్కడైతే కాంగ్రెస్ అబద్దపు డిక్లరేషన్‌ను ప్రకటించిందో అదే వరంగల్ గడ్డపై బీఆర్ఎస్ పార్టీ రైతు పక్షాన సమరశంఖం పూరించనుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం, వార్డు నుండి రైతులు, పార్టీ శ్రేణులు స్వచ్చందంగా భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాములు, బిందు శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్‌గౌడ్, అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, భూసాని ఉప్పలయ్య, ఆశయ్య, వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** నిరుపేద బాధిత కుటుంబాన్ని ప్రతీ ఒక్కరూ ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపెల్లి మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్‌రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని అమ్మాపురం గ్రామంలో కుటుంబ కలహాల కారణంగా ఇటీవల మృతి చెందిన కిన్నెర గుంషావళి ఇద్దరు కుమారులకు ఉరివేసి అనంతరం తాను ఆత్మహత్య చేసుకోవడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల పిలుపు మేరకు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుల కుటుంబ సభ్యులకు యాబై కిలోల బియ్యం, రూ.ఐదువేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిల సహకారంతో మండలంలోని నిరుపేద బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. అమ్మాపురం గ్రామానికి చెందిన గుంషావళి మద్యానికి బానిసై తరుచూ భార్యతో గొడవపడుతూ కన్న బిడ్డలని కడతేర్చి తాను చనిపోవడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. కొందరు చిన్న వయస్సులోనే ఇలాంటి మత్తు మద్యపానం వంటి అసాంఘిక కార్యక్రమాలకు అలవాటు పడి తొందరపాటు నిర్ణయాలు తీసుకొని కుటుంబాలను ఆగం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హృద విదారక ఘటనతో గుంషావళి భార్య, కూతురును చూసి కన్నీరు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చెవిటి సధాకర్, శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, కర్కాల సర్పంచ్ ఎర్ర వెంకట్‌రెడ్డి, మడిపెల్లి గ్రామ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దం మహబూబ్‌రెడ్డి, ముద్దం విక్రంరెడ్డి, మాచర్ల అరవింద్, రాంమూర్తి, సోయ్యా, వెంకన్న యాదవ్, రాఘవులు, సంపత్, కృష్ణ, శివాజీ, శ్రీను, శ్రీరాములు, భద్రయ్య, శ్రీనివాస్, వెంకన్న, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వంచించడమే కాంగ్రెస్ పార్టీ నైజం..?

### బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



**ప్రజాపక్షం/రామాయంపేట:**మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు విమర్శించారు. శనివారం మెదక్ జిల్లా రామాయంపేటలో ఎంపీ రఘునందన్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములుతో కలిసి పర్యటించిన ఆయన కార్యకర్తల సమావేశంలో పాల్గొని విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వంచించడం తప్ప అభివృద్ధి తెలియదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందాల్సిన పిఆర్సి బకాయిలు, పదవీ విరమణ పొందిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆర్టీసి కార్మికుల పోరాట పటిమను అభినందించిన ఆయన వారి పోరాటంతోనే ప్రభుత్వం దిగి వచ్చిందని పేర్కొన్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా ఆర్టీసిని తక్షణమే ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. గత ప్రభుత్వాలు కార్మికులను మోసం చేశాయని ఇప్పుడు అదే పునరావృతం కాకుండా చూడాలన్నారు. మోసం చేయడలో కాంగ్రెస్‌ను మించిన పార్టీలేదని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈనెల 10వ తేదిన భారత ప్రదానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణకు వివిద అభివృద్ధి పనుల శంఖుస్థాపనకు వస్తున్నారని ఆయన పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టం జరిగి ఇన్ని రోజులు అయినా రాష్ట్ర, జిల్లా యంత్రాంగం కనీసం క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంత నష్టం జరిగిందనే వివరాలు సేకరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాబోయె 15 రోజుల్లో రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నిదులు లేనప్పుడు కేంద్రం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకంలో చేరితే కేంద్రం ద్వారా రైతులకు న్యాయం జరిగే అవకాశం ఉండేదన్నారు. రైస్‌మిల్లర్లు, దళారులు కలిసి రైతులను మోసం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కౌన్సిలర్ శంకర్‌గౌడ్, సర్పంచులు బక్కయ్యగారి యాదగిరి, మస్కూరి బాల్‌రాజు, పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్‌రెడ్డి, నాయకులు పంజా విజయ్‌కుమార్, పబ్బ సత్యనారాయణ, మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు కవితారెడ్డి, చింతల శేఖర్, వెల్మల సిద్దరాము లు, ఆకుల రమేష్, భానుచందర్, కటికే కార్తీక్, చంద్రపు హరిబాపురెడ్డి, గోపిశెట్టి రమణ, తీగల శ్రీనివాస్‌గౌడ్, రాంపూర్ ఉప సర్పంచు ప్రవీణ్, నరేందర్, బాసం అనిల్, పోచమ్మల కన్నయ్య, నాగరాజు, సంతోష్, యాదగిరియాదవ్‌తో పాటు పాల్గొన్నారు.

## పరామర్శించిన నాగుర్ల వెంకన్న

**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కానుగుల బంగారి బాబు సతీమణి మాజీ ఎంపీటీసీ కానుగుల సుజాత అనారోగ్యంతో ఇటీవల పరమపదించగా వారి నివాసానికి వెళ్లి,పార్థివదేహానికి పూల మాలవేసి,మాజీ సర్పంచిని, వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వరికెల కిషన్ రావు, ధర్మారావు, బాపు రావు,లోనే సతీష్, రాజు, దేవరావు, రాజీరు, కొమురయ్య, ఐలయ్య,బాబు, సతీష్, రవీందర్, స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాలలో 100 % ఉత్తీర్ణత

ఎవివి ఉన్నత పాఠశాల విద్యార్థులు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక ఏవివి ఇంగ్లీష్ మీడియా ఉన్నత పాఠశాల నుండి 48 మంది విద్యార్థులకు హాజరవ్వగా 48 మంది ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలలో 10 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. అంతేకాకుండా 552 మార్కులతో మొదటి స్థానంలో షేక్ అబ్రార్ అహమద్, శ్రీ నిఖిల్, 550 మార్కులతో ద్వితీయ స్థానంలో యు సిద్దార్థలను పాఠశాల యాజమాన్య కార్యదర్శి డాక్టర్ చందా విజయ్ కుమార్, శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి, విద్యా సలహాదారులు వాసుదేవులు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సంకతాల సంజీవలు పుష్పగుచ్ఛాలు సత్కరించారు. ఉపాధ్యాయ బృందం సంధ్యారాణి, నవీన్, వాసంతి, భాగ్యలక్ష్మి , మహేంద్రనాథ్, నరసింహారెడ్డి, భాస్కర్, రాజశేఖర్, శ్రీకాంత్, రాజేశ్వరి, పాల్గొన్నారు.

## నెక్కొండలో సిసి రోడ్డు ప్రారంభం

**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ పట్టణంలోని ఒకటవ వార్డులో ఎల్లయ్య ఇంటి నుండి మహమ్మద్ ఇంటి వరకు గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సర్పంచ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాలనీవాసుల దీర్ఘకాల సమస్యకు పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. చాలా సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ సిసి రోడ్డు ఎంతో ఉపయుక్తంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ గ్రామ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఉప సర్పంచ్ సింగం శ్రావణి, వార్డు సభ్యులు మెరుగు విజయ్, భూక్య రవి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంక్షేమ పథకాలు అర్హులకు అందినప్పుడే ప్రభుత్వ లక్ష్యం సాధ్యం

హనుమకొండ జాయింట్ కలెక్టర్ కె. రవి



**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రభుత్వం అమలు చే స్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా చేరి, వాటి ప్రయోజనాలను పొందినప్పుడే ప్ర భుత్వ లక్ష్యం నెరవేరుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కే. రవి పేర్కొన్నారు.ఈ సమావేశం నియోజకవర్గ ప్ర త్యేక అధికారి, ఆర్డీవో రమేష్ రాథోడ్ అధ్యక్షతన నిర్వహించబడింది. కార్యక్రమాన్ని రాష్ట్ర గేయాలాపనతో ప్రారంభించారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలతో మమేకమై సమగ్ర అభివృద్ధి సాధనకు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులు 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభు త్వం అమలు చేస్తున్న ప్రస్తుత మరియు రాబో యే సంక్షేమ పథకాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాల్సిన బా ధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులందరికీ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జనగణన ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరుగుతున్న స్వీయ గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్, టిబి వంటి దీర్ఘకాలిక వ్యాధులపై అపోహలను తొలగించేందుకు ర్యాలీలు, సదస్సులు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్, డీసీఎస్ఓ వాజిద్ అలీ, ఏడి వ్యవసాయం రవి, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, జిల్లా పర్యాటక అధికారి శివాజీ, మండల రెవెన్యూ అధికారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ మల్లికార్జున స్వామి ప్రతిష్టా మహోత్సవం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు మల్లికార్జున స్వామి ప్రతిష్టా మహోత్సవాన్ని మూడో తేదీన ఆదివారం నాడు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్న ట్లు తెలిపారు.మల్లికార్జున స్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 30వ తేదీన విగ్రహాల ఊరేగింపుతో డప్పు చప్పులతో కోలాటం ఆడుతూ శివసత్తుల నాట్యంతో యాదవ సోదరులు ఆనందంగా ఊరేగింపు కార్యక్రమాన్ని యాదవ కులస్తుల వాడల మీదుగా ఘనంగా కార్యక్రమాన్ని ప్రారంభించి ఒకటో తేదీన విగ్రహాలకి జలాభిషేకం చేస్తూ మహిళలకు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలోని స్త్రీలందరినీ భాగం చేస్తూ సాయంకాలం మల్లికార్జున స్వామి బలిజ మేడలమ్మ గొల్ల కేతమ్మ గణపతి నాగబంధం నంది హనుమ శ్రీ రాధాకృష్ణ స్వామివారి విగ్రహాలకు గ్రామస్తులు తమ ఇంటి నుండి బిందెలతో నీళ్లు తీసుకువచ్చి జలాభిషేకం చేశారు. స్వామి వారి ప్రతిష్ట కార్యక్రమానికి సర్వం సిద్ధం చేయడం జరిగింది ఆదివారం నాడు స్వామివారి విగ్రహాలను ఉదయం 8:30 లోపు ప్రతిష్టా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలియజేశారు. ఆదివారం సాయంత్రం గ్రామస్తులు కులాలకతీతంగా ప్రతి ఇంటి నుండి బోనాన్ని స్వా మివారికి సమర్పించనున్నారు. సోమవారం నాడు ఎల్లమ్మ బోనాలు నిర్వహించి ప్రతిష్ట కార్యక్రమాన్ని పూర్తిచేయునట్లు తెలియజేశారు.

## కెయు ఇంజనీరింగ్ మహిళ విద్యార్థినులకు ప్లేస్మెంట్ నియామక పత్రాలు



**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, చేతుల మీదుగా విద్యార్థినులకు ప్లేస్మెంట్ నియామక పత్రాలు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె భిక్షాలు అధ్యక్షతన సెనెటాల్లో నిర్వహించిన సమావేశంలో 254 మంది విద్యార్థులకు నియామక పత్రాలు అందజేశారు. యూనివర్సిటీ పరిధిలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాల పలు పలు కోర్సులో సిఎస్సి లో 46 మంది, ఐటీ లో 33 మంది, ట్రిబుల్ ఈ లో 65 మంది, ఈసీ లో 81 మంది, ఏఐఎంఎల్ లో 29 మంది, మందికి 5. 5 ప్యాకేజీలలో సెలెక్ట్ అయినారని వైస్ ఛాన్సలర్ కె ప్రతాప్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల్లో మహిళలు ప్రభుత్వ ప్రైవేటు రంగా సాఫ్ట్వేర్ విభాగాల్లో నియామకం అవడం అభినందనీయమని రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతమైన కోర్సులు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విశ్వవిద్యాలయానికి తెలంగాణలోనే మంచి పేరు వచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దామని అన్నారు కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొఫెసర్ వెంకట్ రామ్ రెడ్డి, పాలకమండలి సభ్యులు చీర రాజు ప్రొఫెసర్ వెంకయ్య అధ్యాపకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విద్యుత్ భద్రత వారోత్సవాలు



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని వెల్తుర్లపల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదాలు వాటి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సేఫ్టీ ఆఫీసర్, డివిజనల్ ఇంజనీర్ రాజు మాట్లాడుతూ, విద్యుత్ ప్రమాదాల పట్ల ప్ర జలు ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఐఎస్ఐ ప్ర మాణాలు కలిగిన సర్వీస్ వైర్లు మాత్రమే ఉపయోగించాలని, అతుకులు (జాయింట్లు) లేని సర్వీస్ వైర్లు వాడాలని, తడి చేతులతో స్విచ్‌లు తాకకూడదని తెలిపారు. ప్రతి ఇంటిలో సరైన ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలని, మూడు పిన్ ప్లగ్ (3 పిన్ ప్లగ్ వినియోగించాలని సూచించారు. అలాగే, పాడైన వైర్లు వెంటనే మార్చడం, ఓవర్‌లోడింగ్ నివారించడం, పిల్లలను విద్యుత్ పరికరాల నుండి దూరంగా ఉంచడం వంటి ఇతర ముఖ్యమైన భద్రతా సూచనలు కూడా వివరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమక్షంలో సేఫ్టీ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంకటపూర్ ఇన్‌చార్జ్ ఏ ఈ సాంబరాజు, అసిస్టెంట్ లైన్‌మన్ సురేష్, గ్రామ సర్పంచ్ బొజ్జ శారద మోహన్ రావు, గ్రామ కార్యదర్శి దుర్గాప్రసాద్ గ్రామ ప్రజలు పాల్గొన్నన్నారు

## ప్రజా పాలన పథకాలపై ప్రజలలో అవగాహన కల్పించాలి

అదనపు కలెక్టర్ గణేష్



**ప్రజాపక్షం/నర్సంపేట :** ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ గణేష్, నర్సంపేట ఆర్డీవో పి ఉమారాణిలు అధికారులను ఆదేశించారు. నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, సన్న రకం ధాన్యానికి బోనస్, రైతు భరోసా, వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డుల వంటి అంశాలపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఎన్. వసుమతి, వివిధ మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఐసిడిఎస్, ఐకెపి సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలకు పరిష్కారం



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామ సర్పంచ్ కొత్తపల్లి రాజు చేస్తున్న కృషి అభినందనీయమని గ్రామస్థులు అంటున్నారు. గ్రామంలోని కొన్ని వార్డులలో తాగునీటి కోసం జరుగుతున్న ఇబ్బందులను గుర్తించి కొత్త బోర్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యలకు పరిష్కారం చేపట్టారు. విషయం పై సర్పంచ్ మాట్లాడుతూ.... గ్రామంలోని తాగునీటి, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు గ్రామస్థులు, గ్రామ పంచాయతి పాలకవర్గం సహకారంతో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ భరత్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 25 మందికి ఎస్ఐలుగా పదోన్నతులు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** జోన్ 4 భద్రాద్రి పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు పదోన్నతుల పండగ వచ్చింది, ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ప్రమోషన్ల ప్రక్రియకు ఎట్టకేలకు మోక్షం లభించింది. హెడ్ కానిస్టేబుళ్లు, అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్లుగా (ఏఎస్ఐ) పనిచేస్తున్న మొత్తం 25 మందికి సబ్‌ఇన్స్పెక్టర్లుగా (ఎస్ఐసివిల్) పదోన్నతులు కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్, భద్రాద్రి జోన్4 ఇన్చార్జి డీఐజీ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 30 శాతం కోటా కింద తాత్కాలిక ప్రాతిపదికన ఈ ప్రమోషన్లు కేటాయించారు. వరంగల్, మహబూబాబాద్ జిల్లాలతో పాటు ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న వీరికి వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం తదితర ప్రాంతాలకు పోస్టింగులు ఇచ్చారు. పదోన్నతులు పొందిన వారంతా ఉత్తర్వులు అందిన 15 రోజుల్లోగా కొత్త స్థానాల్లో విధుల్లో చేరాల్సి ఉంటుంది, ఒకవేళ గడువులోగా రిపోర్ట్ చేయకపోతే ప్రస్తుత ప్యానెల్ సంవత్సరానికి ఆ ప్రమోషన్ హక్కును పూర్తిగా కోల్పోతారని ఉన్నతాధికారులు ఆ ఉత్తర్వుల్లో కచ్చితంగా స్పష్టం చేశారు.

## రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని తరిమి కొట్టాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని తరిమి కొట్టాలని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని తరిమి కొట్టాలని అన్నారు. ఈ నెల 6న వరంగల్ నగరంలో నిర్వహించబోయే రైతు సభకు రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ పాక్స్ చైర్మన్ కుందురు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, లేతకుల రంగారెడ్డి, చిలువేరు సాయి గౌడ్, బద్దం వేణు గోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, కుక్కల భాస్కర్, గుడేల్లి శ్రీనివాస్, ఎండి అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ధరలు తగ్గించకపోతే ప్రజల నిరసనలను ఎదుర్కోక తప్పదు

బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/ వరంగల్ :** ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోగానే కమర్షియల్ సిలిండర్ పై ఒకేసారి రూ. 993 పెంచి వెంటనే అమలు జరపడం సామాన్య ప్రజలపై పెను భారాన్ని మోపడమేనని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ధరలు తగ్గించి నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులోకి తెస్తామని వాగ్దానం చేసి ప్రజల మభ్యపెట్టి అధికారాన్ని హస్తగతం చేసుకున్నప్పటి నుండే పెట్రోల్, డీజిల్ ధరలు అంతులేకుండ పెంచడం వాటి పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపడం జరిగిందన్నారు. కమర్షియ ల్ సిలండర్ ధరలను ఇటీవల మార్చిలో రూ .144, ఏప్రిల్ 1న రెండవసారి రూ. 195 రూ పాయలు పెంచిన చమురు సంస్థలు ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిన మరుక్షణమే అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్న మే డే రోజున సిలిండర్ ధర ఒకేసారి భారీ మొత్తంలో ఎన్నడు కనీ విని ఎరుగని రీతిలో రూ. 993 పెంచడం అత్యంత దుర్మార్గంగా ఉందన్నారు. ఈ పెంపుదలతో సిలిండర్ ధర రూ.3300 పైగా పెరిగిందన్నారు. దీని ప్రభావంతో చిరు వ్యాపారులు చిన్న చిన్న టీ స్టాల్స్ హోటల్లు రెస్టారెంట్లు చిన్న పెద్ద ఆహార వ్యాపారాలపై అంతులేని ప్రభావం పడి వ్యాపారాలు మూతపడుతున్నాయన్నారు. వినియోగదారులు ఏమి కొనలేని తినలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే చమురు సంస్థలు పెంచిన కమర్షియల్ సిలిండర్ ధరలను ఉపసంహరించుకునేందుకు చర్యలు చేపట్టాలని, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలనే ఆలోచనలు విరమించుకోవాలని లేనిచో ప్రజా ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## తెలంగాణ జన సమితి పార్టీ ప్లీనరీ విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట:** తెలంగాణ జన సమితి పార్టీ ప్లీనరీ విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మే 12వ తారీకు న హైదరాబాద్ ఉదయం 10 గంటలకు నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో నిర్వహిస్తున్న తెలంగాణ జన సమితి పార్టీ నాల్గొవ ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి ఉమ్మడి పోరాట వల్ల, అమరుల బలిదానాల సాక్షిగా ఏర్పడ్డ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షల సాధన అడుగులు వెయ్యక పొగ నియంతృత్వ పాలన సాగిందన్నారు. కాంట్రాక్టర్లు, కమీషన్లు, నోట్లు, ఓట్లు, సీట్లు, కేంద్రంగా పాలన సాగిందని, కెసిఆర్ పాలనలో జరిగిన అప్రజా శ్రామిక చర్యలను నిరంతరం ప్రశ్నిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజా ఉద్యమ నిర్మాణంలో తెలంగాణ జన సమితి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ ప్రయాణంలో భాగంగా గతాన్ని సమక్షించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకునేందుకు మే 12వ తారీకున హైదరాబాద్ ఉదయం 10 గంటలకు నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో నిర్వహిస్తున్న తెలంగాణ జన సమితి పార్టీ నాల్గొవ ప్లీనరీని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్, రాష్ట్ర నాయకులు బోన గాని రవీందర్, గుంటి రామచందర్, సోల్తి సాయికుమార్ మహబూబ్ అలీ, మహమ్మద్ సందాని, గుంటి సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నాయకులుగా ఎదగాలి”



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీ డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ బోర్డ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల సహకారంతో నిర్వహించిన “కేయూ యువజన క్రీడోత్సవాలు – 2026” బహుమతుల ప్రధాన కార్యక్రమం శనివారం కేయూ సెనేట్ హాల్ లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులలో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయని, ఇవి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, సమన్వయాన్ని నేర్చుకోవాలని ఆయన సూచించారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ. ఇస్తారి మామిడాల కార్యక్రమ నివేదికను అందజేశారు. మహేందర్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) 98 పరుగులు, నితిన్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) 72 పరుగులు సాధించి తమ జట్ల విజయానికి తోడ్పడ్డారు. మొత్తం మీద, ఈ క్రీడోత్సవం విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెచ్చి, వారిని మరింత ప్రోత్సహించే వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ డా రాధిక, ఆర్ట్స్ కాలేజీ పీ.ఈ.టి ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నెక్కొండ మండలంలోని పేదలతో ఆటలాడిన గత పాలకులు

**ప్రజాపక్షం/నెక్కొండ:** పట్టా ఇచ్చాం అంటూ పైళ్ళలో ముద్ర వేసిన అధికారులు... స్థలం ఎక్కడ? అని అడిగితే చూపించలేని ప్రభుత్వాలు..ఇదే నెక్కొండ మండలంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న చేదు వాస్తవం. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రారంభమైన ఈ కాగితాల నాటకం, తర్వాతి తెలుగుదేశం పాలనల్లోనూ అలాగే కొనసాగిందనే విమర్శలు ప్రజల నుండి గట్టిగా వినిపిస్తున్నాయి. దీక్షకుంట, పనికర, సీతారాంపురం, అలంకానిపేట, వంటి గ్రామాల్లో పేదలకు ఇంటి స్థలాల పేరుతో ఇచ్చిన పట్టాలు..ప్రజల చేతుల్లో కాగితాలుగా మిగిలిపోయాయి. కానీ భూములు మాత్రం ఎక్కడికో మాయమయ్యాయి. అధికారుల చుట్టు తిరిగిన పేదలు చివరికి విసిగి వదిలేసిన ఘటనలు ఎన్నో ఇల్లు కట్టుకోవడానికి భూమి లేదు...కానీ పట్టా మాత్రం ఉంది, అన్న దుస్థితి నేటికి మారలేదు. గత తప్పులను కప్పి పుచ్చుకోవడం కాదు..వాటిని సరిదిద్దడమే నిజమైన పాలన అని ప్రజలు చెబుతున్నారు.పేదలకు ఇచ్చిన హక్కులు కాగితాలు కాదు భూమ్మిద కనిపించేలా చేయగలిగితే ప్రస్తుత ప్రభుత్వానికి చాలా శ్రమ అయినా పేరు వస్తుంది. అలా చేసినట్లయితే ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేసినట్లు అవుతుంది. లేదంటే పట్టా ఉంది...స్థలం లేదు అన్న నెక్కొండగా రాష్ట్రానికి మచ్చగానే మిగిలిపోతుంది.

## ప్రజల ఆరోగ్య సేవలపై అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట:** ప్రజల ఆరోగ్య సేవలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదూరి అనిల్ కుమార్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావుఆదేశాలతో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ బానోజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పట్టణ పల్లె దవాఖాన నర్సంపేట 2సెంటర్, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్‌లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాలను పర్యవేక్షించి అవగాహన కల్పించినారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో, కామెర్లు, కంటసర్పి, కోరింతదగ్గు, ధనుర్వాతము, మెదడువాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా, జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వచ్చువరకు, వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డలకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలన్నారు. ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్యశాఖ అందించే వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ తమ పిల్లలకు ఇప్పించాలన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో ఎండాకాలంలో సాధారణంగా వచ్చే వ్యాధులు తీవ్రమైన నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, రక్త విరోచనాలు , వాంతులు, జ్వరము వ్యాప్తి చెందుతాయని, వీటిని అరికట్టాలంటే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కలుషితం కాని ఆహారము, నీరు తీసుకోవాలన్నారు. ఎవరికైనా పై వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందినీ సంప్రదించి వారి సలహా ప్రకారం తగిన పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, ఆరోగ్య కార్యకర్తలు అరుణ, శ్రీవాణి, ఆశ కార్యకర్తలు కోమల, రామ, శ్రీలత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రజాసంక్షేమం ముసుగులో రాజకీయాలు చేయడం తగదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ ముఖ్య కార్యకర్తలు సమావేశం శనివారం రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ అధ్యక్షతన నర్సంపేట పార్టీ ఆఫీసులో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన మొక్కజొన్నలు, వరి ధాన్యాన్ని మద్దతు ధరతో భేషరతుగా కొనుగోలు చేయాలన్నారు. స్వార్థపూరిత విధానాలతో రాజకీయాలను అవినీతిమయంగా మార్చివేసి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా విధానాలను రూపొందించి పాలన కొనసాగిస్తూ అధికార పబ్బాన్ని గడుపుతున్నారని, ఈ క్రమంలో పేద, మధ్యతరగతి ప్రజలు అనేక అవస్థలు పడుతున్న పట్టించుకునే నాధుడే లేరన్నారు. ఒకవైపు యుద్ధాలు, మతోన్మాదం మరోవైపు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు నిరుద్యోగం ఆందోళన కలిగిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుతాల్వలు అనుసరిస్తున్న విధానాలు వినాశకరంగా మారాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయ విలువలను పెంపొందించడానికి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మార్క్సిస్ట్ నాయకుడు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపు బహిరంగ సభను మే 12న నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ గ్రౌండ్‌లో జరగనున్నదని, దీనికి పార్టీ జాతీయ నేతలు వివిధ వామపక్ష కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకులు, సామాజిక వేత్తలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించనున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న కుసుంబా బాబురావు, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ నాయకులు దామ సాంబయ్య, అనుమాల రమేష్, బత్తిని కుమారస్వామి, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** మండలంలోని బాసు తండా గ్రామ కాంగ్రెస్ కమిటీని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు ఎన్నుకున్నారు.ఈమేరకు శనివారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి దాసు తండాకు చెందిన గుగులోతు వీరన్నను గ్రామ పార్టీ అధ్యక్షునిగా,ఉపాధ్యక్షుడిగా బానోతు రమేష్,ప్రధానకార్యదర్శిగా జాటోతు బాషా,కోశాధికారిగా రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సర్వదా ఎల్లప్పుడు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియాజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు కాంతిశ్రీనివాస్, సురేష్, గుగులోతు కిషన్, గుగులోతు మల్సూర్, జాటోతు మల్సూర్, జాటోతు వెంకన్న, బానోతు మంగీలాల్, గుగులోతు గణేష్ పాల్గొన్నారు.

## ఆశల బకాయి వేతనాలు విడుదల చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**ప్రజాపక్షం/నర్సింహులపేట:** ఆశ కార్యకర్తలు తమ బకాయి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌కు వినతి పత్రం అందించారు.శనివారం మరిపెడ మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేను కలిసిన ఆశలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశలకు ఫిక్సుడు వేతనం చెల్లించాలన్నారు.సరైన సమయానికి వేతనం అందక పూట గడవడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబం గడవాలంటే అప్పులు చేయలేక తప్పడం లేదని కంటతడి పెట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణమే విడుదల చేసి, తమ సమస్యలు పరిష్కరించి రెగ్యులర్‌గా వేతనాలు అందించాలని వేడుకున్నారు.కార్యక్రమంలో ఆశ కార్యకర్తల మండల మండల అధ్యక్షురాలు గంధసిరి జ్యోతి, శ్రీలత, ఉపేంద్ర, ఆసియా, సైదమ్మ, కల్పన, కాలేశ్వరి,అనిత, పద్మ, పాల్గొన్నారు.